# ముసురు పట్టిన రాత్రి



యండమూరి వీరేంద్రనాథ్

రాత్రి పదిన్నర అయింది!

వర్షం అప్పుడే వెలిసింది. ఈదురుగాలి బయట చల్లగా బలంగా వీస్తోంది. గాలికి ఊగుతున్న చెట్ల ఆకుల శబ్దం తప్పితే వాతావరణం ప్రశాంతంగా ఉంది.

బయట చలి ... ఎముకలు కొరికే చలి ... రూమ్‌లో కూర్చొని ట్రాన్సపరెంట్ అద్దాల్లోనించి బయటకు చూస్తున్నాను. సగం తెరిచిన వెనీషియన్ బ్లైండ్స్ లోనించి తడిసిన సిమెంట్ రోడ్డు మెరుస్తూ కనబడుతూంది. పచ్చటిలాన్ మీద ముత్యాల్లాంటి నీటి బిందువులు అందంగా మెరుస్తున్నాయి.

గది అంతా లేత లేత నీలి రంగు మందంగా వ్యాపించి ఉంది. టేబిల్ మీద కాక్టస్ ప్లాంట్ అందంగా మెరుస్తూంది. స్టీరియోగ్రాం ఆన్‌చేసి, దోసిళ్లలో

వాయిదాలమీద ట్రాన్సిస్టర్!

హవా
(గ్యారంటీతో)
నెలసరి రు. 6/—ల
చెల్లుబడిమీద 3 బాండ అఖిల ప్రపంచ పోర్టబుల్ ట్రాన్సిస్టర్. ప్రతి పల్లెకు, పట్టణానికి పంపవచ్చును. వ్రాయండి:
HAVA SALES (48)
Shakti Nagar, Delhi-7.

మా రెడీమేడ్ దుస్తుల
అమ్మకమునకు
ఆంధ్ర, మైసూరు, ఒరిస్సా స్టేట్లలో
మాకు జిల్లావారీగ
స్టాకిస్టులు కావలెను.
కొష్టవమైన స్థితిగలవారు మాకు వ్రాయండి:
EVERCEL DRESSES,
Manufacturers of Quality Garments,
19, Godown Street, MADRAS-1.

గెడ్డం ఉంచుకొని బయటకు చూస్తూ కూర్చున్నాను.

మనస్సంతా అదోలా ఉంది. ఇలాటి రాత్రి ... వర్షం ... ఈ ప్రశాంతత ... వీటిని చూస్తే నాకు భయం ...

ఇలాటి రాత్రే నా జీవితంలో అనుకోని మార్పు తెచ్చింది. ఆ రోజు నాకు బాగా జ్ఞాపకం ... ఇలాగే ముసురు పట్టిన రాత్రి ...

అయిదు సంవత్సరాల క్రితం ... ఆ రాత్రి ...

ఇలాగే ఈ కుర్చీలోనే కూర్చొని బయటకు చూస్తున్నాను. బయట మెరిసినప్పుడల్లా గది అంతా వెలుగు ఒక్క క్షణంలో నిండిపోతూంది.

నా వెనకే వచ్చి నిలబడింది మాలతి! తెల్లటి నైలాన్ చీరలో మెరిసిపోతూంది ఆ రోజు.

ఒక్కక్షణం మా ఇద్దరిమధ్యా మౌనం రాజ్యం చేసింది. కాంపౌండ్ వాల్‌ని ఆనుకొని ఉన్న గులాబీ చెట్టుమీద తన దృష్టి నిలవడం గమనించాను. దానికున్న ఒకే పూవు గాలికి ఏ క్షణమైనా రాలిపోయేలా ఉంది.

మాలతికి ఇలా చిన్న చిన్న ఎడ్వంచర్స్ అంటే ఇష్టం. తలుపు తెరుచుకొని గార్డెన్‌లోకి వెళ్లింది. ఇంత ఈదురుగాలిలో — ఈ హిల్ స్టేషన్‌లో బయట ఎంత చలిగా ఉంటుందో ఊహించగలను.

కాంపౌండ్ వాల్‌కి బయటవైపు తాటిచెట్టు గాలికి బలంగా ఊగుతూంది ఇటూ అటూ.

చెవుల చుట్టూ పైట నిండుగా కప్పుకుని పువ్వు కొయ్యానికి వంగుతూంది మాలతి ...

నా మనస్సెందుకో కీడు శంకించింది. అప్రయత్నంగా కుర్చీలోంచి లేచాను.

ఉన్నట్టుండి ఒక్క గాలి కెరటం బలంగా ఉప్పెనలా వీచింది. అంతే!

కెవ్వుమనే ఆర్తనాదం గాలిలోనించి వచ్చింది. బయటకు పరుగెత్తాను. కానీ ...

అంత ఎత్తుమీదనుంచి పడిన తాటిపండు, తన కపి తీర్చుకొని నీళ్లలో ఎటో పడిపోయింది.

ఎర్రటి రక్తం ... నీళ్లలో కలిసి పల్చబడిన రక్తం...

* * *

తల విదిలించాను. ఆ స్మృతే భయంకరంగా ఉంటుంది.

లేచి ఫ్రెజిడేర్‌లోనించి కొంచం స్కాచ్ తీసి గ్లాసులో పోసుకొన్నాను.

మాలతి చచ్చిపోలేదు. కుడివేయి నరం మడత పడింది. ఎప్పుడూ నవ్వుతూ ఉండే మాలతి కళ్లస్థానే గాజుకళ్లు స్థిరనివాస మేర్పరుచుకొన్నాయి!

కానీ మాలతి బ్రతికింది! జీవచ్ఛవంలా బ్రతికింది!

ఒక అంతస్తుమీద ఇంకొకటి కట్టుకొంటూ వచ్చిన నా కలల భవంతి పునాదులతో సహా కూలిపోయింది. నేను మిగిలేను. నాకు తోడుగా మాలతి ఒంటిచేత్తో తడుముకొంటూ నన్ను చేరే మాలతిని చూస్తే భయం వేయటం మొదలుపెట్టింది. భయం తగ్గడానికి ఈ త్రాగటం నేర్చుకొన్నాను. క్లబ్ ... ప్లేయింగ్ కార్డ్స్ ... కాక్‌టెయిల్ పార్టీలు ...

అప్పుడు పరిచయ మయింది హెలెన్‌తో!

హెలెన్ నన్ను తన బోయ్ ఫ్రెండ్స్‌లో చేర్చుకొన్నప్పుడు సంతోషించేను. కొంతకాలానికి పెళ్లి చేసుకుంటా నన్నప్పుడు అదో గర్వకారణంలా భావించాను.

నా ప్రేమలోని కపటత్వం మాలతి చేరువగా ఉన్నప్పుడు చేతుల్లో కంపనాన్ని కల్గించేది. తను చేసే ప్రతి పనీ నాలో విసుగుకు కారణ మయ్యేది. కానీ ఆ విసుగుకు కారణం మాలతి కాదు ... ఏదో తెలియని కసి ...!

మాలతి ముగ్ధత్వం, మాలతి చేతుల్లో అమాయకత్వం గుర్తించటం మానేశాను. మాలతికీ నాకూ మధ్య దూరం ఎక్కువ అవసాగింది. ... ఉహూ ... కాదు ... నేనే దూరంగా వెళ్లిపోసాగను.

ఈ బీజానికి హెలెన్‌తో స్నేహం నీళ్లు పోసింది. ఇప్పుడది మహావృక్షం!

తెలివైన అమ్మాయి మాలతి ... విషయం తొందరలోనే గ్రహించింది. కూతుర్ని పోషించలేనంత బీద వాడు కాదు మామయ్య.

నేనూ సంతోషించాను ... చట్టబద్ధంగా ఏర్పాటు.

* * *

బయట చలిగాలి బలంగా వీస్తూంది. కొద్దిగా తుంపర పడుతూంది.

ఫోటోలో హెలెన్ నవ్వుతూంది. హెలెన్‌కి ఎరుపంటే ఇష్టం. మాలతికి తెల్లటి తెలుపంటే ప్రాణం. అప్పట్లో నాకు తెల్లటి బేబీ ఆస్టిన్ ఉండేది. ఇప్పుడు పోర్టికోలో పింక్ కలర్డ్ కాంటెస్సా మెరుస్తూంది.

కారిడార్ తలుపు కొట్టుకొంటూంది ఇంకా.

నిద్ర రావటం లేదు. వచ్చే సూచనలుకూడా లేవు. తలుపు వెయ్యడానికి లేచాను. నేలమీద అస్తవ్యస్తంగా పడి ఉన్నాయి ప్లేబాయ్ ... టిట్‌బిట్స్.

ఎందుకో బయటకు వెళ్లాలనే బుద్ధి పుట్టింది.

తలనొప్పా?
కాస్పిన్ మీకు శీఘ్రోపశమనం కలిగిస్తుంది

కాస్పిన్
మీకు తలనొప్పి వస్తే, మీరు చిరాకుగా, నిరుత్సాహంగా పనిఅంటే అయిష్టంగా ఉంటారు. కాస్పిన్ మీ తలనొప్పిని, అలసటను వెంటనే ఉపశమింపజేసి మిమ్మల్ని స్వస్థపరచి, ఉత్సాహవంతులుగ చేస్తుంది. ఇది జలుబు, ఒళ్లునొప్పి, పంటి నొప్పి, ఇన్‌ఫ్లూయింజాకు కూడా మంచిది. కాస్పిన్‌ను ఎల్లప్పుడూ మీతో ఉంచుకొనండి
బెంగాల్ కెమికల్
కలకత్తా - బొంబాయి - కాన్పూరు - ఢిల్లీ

**ఘంటువులో అన్ని పదాలకు అర్థా లుంటాయి. మనకు కావలసిన వాటిని ఇండెక్స్ ప్రకారం వెదుక్కోవాలి. జీవితంలోనూ మనకు కావలసిన అర్థాలు అన్నీ లభిస్తాయి. అయితే జీవితం ఇండెక్సు లేని నిఘంటువు ... శ్రమపడి వెతికితే తప్ప, మనకు కావలసిన అర్థాలు ఎక్కడ ఉన్నాయో తెలియవు. వాటిని తమకు అన్వయించుకోవడంలోనే మానవుని తెలివి బయటపడుతుంది.**

అప్రయత్నంగా నడిచాను.

ఒక్కసారి వెచ్చని గదిలోంచి బయటకు వచ్చేసరికి ఒళ్లంతా చలికి వణికింది.

సరీగ్గా ఇలాటి రాత్రే ... ఇలాటి ముసురే! పోర్టికో స్తంభాన్ని పట్టుకొని నిలబడ్డాను.

అదే గులాబీ చెట్టు ... కొత్త రెమ్మలు వేసి ఏపుగా పెరిగింది.

నరాలు జివ్వుమనే చలిగాలి కెరటాల్లా వీస్తూంది. నేలంతా తడిగా ఉంది. వర్షం నీరు కాలవలు కట్టి ప్రవహిస్తూంది.

ఒక్కసారి మెరిసింది. . . రెండు సెకన్లపాటు ప్రపంచం అంతా వెలుగుతో నిండిందా అన్నట్టు మెరిసింది.

ఆ వెలుగులో చూచాను. దాదాపు పదేళ్ల పాప ... చీకట్లో ఒంటరిగా రోడ్డుమీద నిలబడి ఉంది. వర్షం వల్ల బట్టలు ఒంటికి అతుక్కుపోయి ఉన్నాయి. ముద్దగా తడిసిపోయింది.

నాకు ఆశ్చర్యంగా ఉంది.

కాంపౌండ్ వాల్ గేటుతీసుకుని బయటకువచ్చాను. ఆ పాప దగ్గరకు చేరుకున్నాను. తడిసిన జుట్టు పాయలుగా మొహం మీదకు పడుతూంది. నీటి చుక్కలు బొట్లు బొట్లుగా రాలుతున్నాయి కిందికి! నా వైపు బెదురుగా చూచింది.

"ఎవరు నువ్వు?" అడిగేను. సమాధానం ఆశించలేదు నేను. ఇంకొంచంసేపు ఆ గాలిలో ఉంటే నాకే న్యుమోనియా వస్తుందేమో అన్న భయం వేసింది నాకు.

వంగి తన చేయి పట్టుకొని నా బంగళావైపు దారి తీశాను.

నిజానికి ఏ పొయంత్రంపూటనో నా కాంటెస్సా క్లబ్బువైపు దారి తీస్తున్నప్పుడు, ఇదే పాప కాంపౌండ్ వాల్ గేటు దగ్గర నిలబడి ఏదైనా యాచించి ఉంటే అసహ్యించుకొని ఉండేవాణ్ణేమో!

కానీ ఈ నిశ్శబ్ద నిశీథిలో, ఒంటరిగా నిస్సహాయంగా నిలబడ్డ ఆ పాపని చూస్తే నాలో ఏదో మానసికోద్వేగం కలిగింది.

బయట ప్రకృతి చేస్తున్న తాండవానికి భయపడిన ఆ పాప కూడా ఏమీ మాట్లాడకుండా నాతోనే నడిచింది ...

• • •

**హీటర్ ఉండటం వల్ల గది అంతా వెచ్చగా ఉంది.** రూమ్ అంతా లైట్ సెంటెడ్ ఆడర్ మత్తుగా వ్యాపించింది. బయటనుంచి రావడంవల్ల దాన్ని గమనించగలిగాను.

ఆ పాపని ఈ ఊళ్లోనే ఎక్కడో చూశాను! ఎంత ఆలోచించినా జ్ఞాపకం రావటం లేదు. తను గుండెల నిండా మత్తుగా, బరువుగా ఊపిరి తీయటం గమనించాను.

"తప్పిపోయావా?" అడిగాను తువ్వాలు చేతిలోకి తీసికొంటూ.

తను మాట్లాడలేదు.

"అమ్మా ... నాన్నా ..." మళ్లీ అడిగాను.

లేరన్నట్టు తల ఊపింది.

జాలేసింది నాకు. జీవితంలో ఒంటరితనం ఎంత బాధాకరమో నాకు తెలుసును! తమ చుట్టూ తాము గూడు అల్లుకొని జీవించే వారికి మరీ ...! ఏదైనా తోడు దొరుకుతుందేమోననీ, తమ సర్వస్వం అర్పించుకొందామనీ చూస్తూంటారు.

ఆ పాపని చూస్తూంటే నాలో ఏదో స్నేహపూర్వకమైన భావం కలుగుతూంది. లేమి సృష్టించిన మేలిముసుగును తొలగిస్తే ... అప్పుడే తడి ఆరుతున్న జుట్టూ, గుండ్రటి మొహం ... అమాయికంగా, ఏదో పోగొట్టుకొన్నట్టు చూచే కళ్లు ...

నాలాగే ఒంటరి ...

ఫ్లాస్కులోంచి టీ పోసి ఒక గ్లాసు పాపకిచ్చాను. జాగ్రత్తగా రెండు చేతులతోను పట్టుకొని తాగటం ప్రారంభించింది.

నా దగ్గర బెదురు తగ్గినట్టుంది. రూమ్ నలువైపులా పరికించి చూడసాగింది. నెమ్మదిగా కబుర్లలోకి దింపాను.

"నీ పేరేమిటి పాపా?" అని అడిగాను.

"బిందూ."

"మీ ఇంట్లో ఇంకా ఎవరెవరుంటున్నారు?" విషయం తెలుసుకోవడానికి ఇంక ఎలా అడగాలో తెలియలేదు.

"నేనూ, రాకా అంతే—" అంది.

"రాకా ... అంటే ..." సందిగ్ధంలో ఆగాను. అప్పుడు జ్ఞాపకం వచ్చింది ఈ పాప ఎవరో ...

గాంధీ బొమ్మ పక్కన రాకా ... ఈ పాప పాడుతూ ఉంటే చుట్టూ చేరిన వాళ్ల దగ్గర డబ్బులు అడుక్కొంటూ నాకు నాలగయిదు సార్లు కనిపించాడు.

రాకా అంటే తెలియని వాళ్ళు ఈ ఊళ్ళో లేరు...

ఆరడుగుల ఎత్తూ ... చారల బనీనూ...! అమాయకుల దగ్గర్నుంచి డబ్బు ఎలా పొందవచ్చో వాడికి బాగా తెలుసు! కానీ సంవత్సరం క్రితం ... వాడికి అకస్మాత్తుగా జబ్బుచేసింది. వాడు యౌవనంలో ఆడిన ఆటల ఫలితాలూ, త్రాగుడూ సరి అయిన సమయం చూచుకొని ఒక్క సారి ఎదురు తిరిగే సరికి అంత మనిషి ఒక్కసారి పీనుగైపోయాడు. అప్పటినించీ వాడు జీవనోపాధికోసం ఈ పాపని ఉపయోగించుకోవటం మొదలు పెట్టాడు.

కానీ ఈ పాప ఎక్కడిది వాడికి? ? వాడు ఒంటరి అని తెలుసు నాకు! అదే ప్రశ్న అడిగాను. నా ఊహ నిజమయింది. తను చెప్పిన దానిబట్టి నాకు అర్థమయింది ఏమిటంటే ...

ఒక రైలు ప్రమాదంలో తను దొరికింది రాకాకు.



వ టడవి

చిత్రం — ఎన్. బాబురావు (విజయవాడ-3)

మొదట్లో ఈ పాపని పెంచటం అసలు సమస్యే కాలేదు. ఆరు నెలలనుంచీ ... అంటే, రాకా ఆరోగ్యం బాగా పాడైన కొద్దీ — ఈ పాపే ఒక విధంగా అతన్ని పోషిస్తూంది అని చెప్పొచ్చు!

బిందూ మొహంలోకి చూస్తూంటే ధనవంతుల పాపలా కనబడింది. . . ఇంత చిన్న వయసులోనే జీవనోపాధికి కష్టపడే తనని చూస్తే జాలేసింది.

అప్రయత్నంగానే అడిగేను,

"నాతో ఉండిపోకూడదూ, బిందూ?" అని. ఈ ఆలోచన వచ్చినందుకు నన్ను నేనే అభినందించుకొన్నాను.

బిందూ ఆశ్చర్యంగా చూసింది నా వైపు ...

ఒక్క క్షణం మాట్లాడలేదు.

ఆ మాత్రం విరామాన్ని కూడా భరించలేకపోయాను.

తరవాత నెమ్మదిగా అంది — "మరి ... రాకా"

ఈ ప్రశ్న అసలు ఊహించలేదు. నన్ను అవహేళన చేస్తున్నట్టు అనిపించింది ఆ ప్రశ్న.

ఆ పాపే నిజానికి రాకాని పోషిస్తున్న సంగతి నాకు తెలుసు. కానీ వాళ్లిద్దరి మధ్యా పెరిగిన అనుబంధం వయస్సు ఒక సంవత్సరం. రాకాని పోషించవలసిన అవసరం తనకేముంది? ఇప్పటి వరకు తను పోషించినది చాలు. ఇంత అందమైన గులాబీ పూవు సరియైన పోషణలేక తొందరగా వాడిపోవటం నా కిష్టంలేదు.

నాలో పట్టుదల హెచ్చింది. అనునయిస్తున్నట్టు అన్నాను. "చూడు బిందూ! రాకా ఇంకెంతకాలమో బ్రతకడు. ఇప్పుడు వాడి ఆరోగ్యం ఎంత హీనంగా దిగజారిపోయిందో, వాడితో కలిసి ఉంటే నీకు వచ్చే నష్టాలేమిటో తెలుసుకునేటంతటి వయసు లేదు నీకు. హాయిగా నాతో ఉండిపో! కొన్ని రోజుల్లోనే నీకో పిన్ని కూడా వస్తుంది. హాయిగా చదువుకోవచ్చు! ఆడుకోవచ్చు! ... ఇంకా రాకా సంగతంటావా, ఒకప్పుడు వాళ్ళ

చేసిన ఘోరాలన్నిటికీ వాడు ఫలితం అనుభవించక తప్పదు ... అనుభవిస్తాడు!" అంతకంటే సులభమైన భాషతో చెప్పటం నా వల్ల కాలేదు.

ఒక్క క్షణం బిందూ మాట్లాడలేదు.

ఫ్రిజిడేర్‌లోంచి ఒక ఆపిల్ తీసి ఇచ్చాను. "చూశావా ... ఈ గది ఎంత వెచ్చగా ఉందో ... ఆ మూల చూడు. అది హీటర్ ... దానివల్లే ఈ గది వెచ్చగా ఉంది. ఇదిగో ఇది బ్యాటెన్ లైటర్ ... ఈ చేప చూశావా ఎలా మెరుస్తూందో ..."

ఒక్కో ఆకర్షణా బిందూని అయిస్కాంతంలా లాగుతాయి నావైపుకి! తను జీవిస్తున్నది ఎంత హేయమైన, శూన్యమైన బ్రతుకో అర్థమై ఉంటుంది ఈపాటికి ...

ఆసక్తికరంగా చుట్టూ ఉన్న వస్తువుల్ని చూస్తూంది!

స్టీరియోగ్రామ్‌లోంచి ... "ఇట్ హాజ బీన్ ఎ హార్డ్ డేస్ నైట్ ... అండ్ ఐ హావ్ బీన్ ..." బీటిల్స్ గొంతు గిటార్ ధ్వనుల మధ్య వినిపిస్తూంది. ఎక్వేరియమ్‌లో ఆక్సిజన్ బబుల్స్ ఒకదానినొకటి తరుముకొంటూ పైకి వెడుతున్నాయి. టేబిల్ మీద కేక్టస్ ప్లాంట్ అందంగా మెరుస్తూంది.

రేడియం వాచీ పన్నెండు చూపుతూంది ...

"ఇది నీ పక్క ..." అన్నాను. బిందూ బరువుకి స్ప్రింగ్ కాట్ కిందికి దిగింది. బెడ్ లైట్ ఆన్ చేసి నేనూ పక్కమీద వాలాను.

అకస్మాత్తుగా మెలకువ వచ్చింది. ఆరయింది. కొద్దిగా వెలుతురు లోపలికి పడుతూంది. అప్రయత్నంగా ప్రక్కకి తిరిగి చూశాను. బిందూ లేదు పక్కమీద.

ఒక్క గెంతులో దిగాను క్రిందికి; గేటు దగ్గిర మాలీతో వాదిస్తూంది బిందూ. నా దగ్గిరకు తీసుకొని రావటంకోసం తన చేయి పట్టుకొని లాగుతున్నాడు మాలీ.

మాలీని వెళ్లిపొమ్మని బిందూ చెయ్యి పట్టుకొన్నాను. ఒక్క నిమిషంపాటు తన కళ్లల్లోకి తదేకంగా చూస్తూ ఉండిపోయాను. ఒక్కసారి నా కళ్లలోకి చూసి తల వెంటనే దించేసుకొంది!

నేను ఓడిపోయాను!

"వెళ్లిపోతావా!" అడిగేను. తల ఊపింది.

"ఏం ఇక్కడ నచ్చలేదా?" నాలో కోపం రాజుకొంటూంది. తను ఓడిపోతున్నానని తెలిసినప్పుడు మనిషికి ముందు కలిగేదికోపం, తరవాత నిస్పృహ.

"చెప్పు ...!" నా కంఠం నాకే వికృతంగా వినిపించింది.

"మరి ..." ఏదో అస్పష్టంగా అంది బిందూ!

"ఏం? ఆ రాకాని వదిలి ఉండలేవా? రాకా నీకేమవుతాడనీ? ఇంతపెద్ద ఇల్లు ... ఈ తోట ... వీటిని వదిలేసి ... ఆ వెధవ ... నిన్నెత్తుకొచ్చి పెంచుతున్న ఆ రాకా దగ్గిర ఏముందనీ ..." ఆ కోపంలో నేను ఏం మాట్లాడుతున్నానో నాకే తెలియటం లేదు.

బిందూ మాట్లాడలేదు.

ఒక్కక్షణం నిశ్శబ్దం! తన చెయ్యి వదిలేశాను.

"వెళ్ళు!" అన్నాను. నా వైపు తల ఎత్తి చూసింది. కదల్లేదు.

"గెటౌట్"

ఇంకో క్షణం నెమ్మదిగా గడిచింది.

రెండు పిడికిళ్లూ గట్టిగా బిగించి అరిచాను — "ఐ సే, గెట్"

బిందూ వెళ్లిపోయింది, నీడలా కదిలి. అస్పష్టంగా కనిపిస్తూ. కనిపించటం మానేసింది.

గదిలోకి వచ్చాను. చాలా ఒంటరిగా ఉంది. ఈ అనుభవం ఒక స్మృతిలా మిగిలిపోతుంది. అంతే!

అదోలా ఉంది — యాతన! అందరూ నానుంచి దూరంగా వెళ్లిపోతున్నారు. నా అంతరంగంతోనే నాకు సత్సంబంధాలు కుదరటం లేదు. నా మనస్సెప్పుడో నా మీద పగతీర్చుకొంటుంది.

ఈ ఆలోచనలు తెగటం లేదు.



ఉరుములు/మెఱుపులు

ఫోటో—ఆర్. ఎ. జాంసన్ దేకర్ (డోంబివ్లీ)

అప్రయత్నంగా హెలెన్ నెంబర్ డయల్ చేశాను.

"హలో ..." అన్నాను. "యస్ ... హలో..." అవతలివైపునుంచి మగ గొంతు వినిపించింది. ఉలిక్కిపడ్డాను. ఆ రోజు వెన్నెలలో నాకు హెలెన్ చేసిన వాగ్దానం జ్ఞాపకం వచ్చింది.

ఇంత పొద్దున్నే హెలెన్ ఇంట్లో ... ఎందుకో మనస్సు సరిపెట్టుకో బుద్ధివేయలేదు.

"బాస్టర్డ్ ... వా డ్యూ యూ వాంట్ ... ?" రాత్రి పుచ్చుకొన్న మందు మత్తు ఇంకా వదల్లేదు గొంతులో ... నా పిడికిలి మూసుకొంది. అంతలోనే హెలెన్ అతని చేతుల్లోంచి రిసీవర్ తీసుకొన్న ధ్వని వినిపించింది. అంతలో ఆమె గొంతు ... "హలో"

నే మాట్లాడలేదు ... ఫోన్ పెట్టేశాను ...

* * *

నాకు కోపం రాలేదు. . . భయం వేసింది. తను ఊహించిన దంతా ఒక్కసారి ఎదురు తిరిగితే కలిగేది భయం. మాలతి ఒంటి చేత్తో తడుముకొంటూ, నన్ను చేరేటప్పుడుకూడా ఇలానే భయంవేసేది.

కసిగా ఉంది — హెలెన్ మీదా? బిందూ మీదా?

బిందూ, మమత, అనురాగం ఎలాటివో ఎంత బలంగా ఉంటాయో, తనకు సర్వస్వం అర్పించిన పూవుని వదిలి ఇంకో అందమైన పుష్పాన్ని చేరే తుమ్మెదకీ, మనిషికీ భేదం ఏమిటో ఊహించుకోవటానికి దారి చూపింది.

బిందూకోసం రాత్రి అంతా ఎదురుచూసి ఉంటాడు. రాకా ... తన అవసరం నిజంగా ఎవరికుందో వాళ్ల కోసం వెళ్లిపోయింది.

మరి నా కోసం మాలతి? ...

ఈ ఆలోచన వచ్చేసరికి ఉలిక్కిపడ్డాను.

హెలెన్ ఫోటోలో నవ్వుతూంది. ఆ కళ్ల వెనక ఎన్ని రహస్యాలు! మాలతి కళ్ల వెనక ఎంత ముగ్ధత్వం!

తన అనురాగంతో నాకోసం స్వర్గాన్ని సృష్టించి ... తన సర్వస్వాన్ని నాకు అర్పించి ... నా కౌగిలిలో పూవులా ఒదిగిపోతూ ... నా కళ్లతోనే ప్రపంచాన్ని చూడ్డానుకొన్న మాలతి ... కానీ ... కానీ ... నేను చేసిందేమిటి? నిర్లక్ష్యంగా ... నిర్దాక్షిణ్యంగా ...

"ఛా" — నామీద నాకే అసహ్యం వేస్తూంది.

బిందూ వెళ్లిపోయింది ... మరి నేను?

టాంక్‌లో పెట్రోలు ఉందో లేదో చూడటానికి లేచాను. . .

• • •

జీవితం ఇండెక్స్ లేని బైండ్ బుక్కు. జాగ్రత్తగా చూస్తే కావలసిన పదాలు వేర్వేరు పుటలో దొరక్కపోవు! చేయవలసిందల్లా వాటిని సమన్వయించుకోవడమే! ★